స్వామి వివేకానందకు నివాళి

గజ్వేల్: వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

మద్దూరు: లద్నూర్‌లో స్వామివివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న నేతలు

జిల్లావ్యాప్తంగా ఆదివారం స్వామివివేకానంద జయంతి నిర్వహించారు. వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వామివివేకానంద అందరికీ ఆదర్శమని కొనియాడారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన మహనీయుడన్నారు. యువత వివేకానందుడి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 12

సిద్దిపేట: వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న పీఆర్టీయూ నేతలు

మిరుదొడ్డిలో ..

బెజ్జంకిలో..

చేర్యాల: అంగన్‌వాడీ పిల్లలకు పలకలు అందజేస్తున్న చేర్యాల సీఐ శ్రీనివాస్

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న హరీశ్‌రావు

సిద్దిపేట కమాన్, జనవరి 12: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని గణేశ్‌నగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా జరిగిన శ్రీ గోదారంగనాథ స్వామి కల్యాణంలో ఆదివారం ఆయన పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ దేవుడి సేవలో మానసిక ప్రశాంతత.. మనస్సుకు ఉపశమనం దొరుకుతుందన్నారు. ఈ ఆలయం ప్రత్యేకత మాటల్లో చెప్పలేనని, కులమతాలకతీతంగా గొప్పగా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, ఎమ్మెల్యే హరీశ్‌రావును సత్కరించారు.

పలువురికి హరీశ్‌రావు పరామర్శ

నర్సమ్మను పరామర్శిస్తున్న హరీశ్‌రావు

సిద్దిపేట, జనవరి 12: సిద్దిపేట పట్టణంలో ఆదివారం ఎమ్మెల్యే హరీశ్‌రావు పలువురు కుటుంబాలను పరామర్శించారు. 27వ వార్డు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వడ్లకొండ పవన్ తాత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న హరీశ్‌రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందిన టైగర్ నర్సమ్మ, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఎర్రోళ్ల రాజు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబీకులను పరామర్శించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి ఉన్నారు.

కార్యవర్గానికి శుభాకాంక్షలు

ఇటీవల నూతనంగా ఎన్నికైన సిద్దిపేట రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

నీళ్లు ఇచ్చి పంటలు కాపాడాలి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

కాలువను పరిశీలిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

తొగుట,జనవరి 12: మల్లన్నసాగర్ నుంచి నీటిని విడుదల చేసి పంటలు కాపాడాలని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తొగుట మండలంలోని లింగాపూర్‌లో ప్రాజెక్టు కాలువను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా కొత్త కాలువలు దేవుడెరుగు పాత కాలువల్లో పూడిక కూడా తీయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టుల ద్వారా చెరువులు, కుంటలు, వాగుల్లోకి నీటిని విడుదల చేసినట్లు గుర్తుచేశారు. రైతులకు భరోసా ఇవ్వకున్నా కేసీఆర్ ఇచ్చిన రైతుబంధు కూడా బంద్ చేశాడని విమర్శించారు. అనంతరం వరి నాట్లు వేస్తున్న మహిళలతో ఆయన మాట్లాడారు.

గూండాయిజం చేస్తే సహించేదిలేదు

మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

జగదేవపూర్, జనవరి 12: హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు నిలదీస్తే కాంగ్రెస్ నాయకులు గూండాయిజం చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిచేసి ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని పూర్తి స్థాయి లో అమలు చేయలేదన్నారు. కేసీఆర్ హయాం లో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరంలోనే రైతుల ఆత్మహత్యలు పెరిగాయని గుర్తుచేశారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బుద్ధనాగరాజు, పీర్లపల్లి మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, దాచారం కనకయ్య, నాయకులు కనకరాజు, కుమార్, కనకయ్య శివ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

చేర్యాల, జనవరి 12 : బీఆర్ఎస్ కార్యకర్తలపై, కార్యాలయాలపై భౌతికదాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, అంకుగారి శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్ అన్నారు. ఆదివారం చేర్యాల పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏఎంసీ మా జీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ సతీశ్, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి, యూత్ ఇన్‌చార్జి అంజయ్య, దుర్గారెడ్డి, తిరుపతి, వడ్లకొండ శ్రీనివాస్‌గౌడ్, పచ్చిమడ్ల సిద్ధులు, పచ్చిమడ్ల మానస, ఆకుల రాజేశ్‌గౌడ్, కిరణ్ పాల్గొన్నారు.



దుద్దెడలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

'అపూర్వ' సమ్మేళనం

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 12: కొండపాక మండలంలోని దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2010-11లో టెన్త్ చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. దాదాపు 14 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడంతో పాటు అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించడంతో పాటు జ్ఞాపికలు అందజేశారు. కొండపాక మండల విద్యాధికారి పి.శ్రీనివాస్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 12: మద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-11లో టెన్త్ పూర్తి చేసిన విద్యార్థులు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సన్మానించారు.

అంతకపేటలో...

అక్కన్నపేట, జనవరి 12: మండలంలోని అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంహపక్తి భోజనాలు చేశారు.

మద్దూరు: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అక్కన్నపేట: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ముగ్గుల పోటీలు

సిద్దిపేట: విజేతలకు వెండి నాణేలు అందజేస్తున్న మంజులా రాజనర్సు

సిద్దిపేట, జనవరి 12: సంక్రాంతి పండుగ అంటేనే మహిళలకు గుర్తుకు వచ్చేది ముగ్గులు... పిండి వంటలు అని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు అన్నారు. ఆదివారం పట్టణంలోని 24వ వార్డులో ఉదయం పర్యటించి మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి అందరికీ బహుమతులు అందజేశారు. అందమైన ముగ్గులు వేసిన వారికి వెండి నాణేలు బహుమతిగా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు లోక లక్ష్మీరాజ్యం, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కడవేర్గులో...

చేర్యాల, జనవరి 12: మండలంలోని కడవేర్గులో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రోమోర్ కంపెనీ చేర్యాల వారి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి ప్రగతి, ద్వితీయ బహుమతి సహజ, తృతీయ బహుమతి జ్ఞానసుధ గెలుపొందారు. పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రోమోర్ కంపెనీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్లన్న దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



జాప్తిలింగారెడ్డిపల్లిలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

తొగుట, జనవరి 12: సింగరాల మల్లన్న దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరారు. మండలంలోని జాప్తిలింగారెడ్డిపల్లిలో ఆదివారం జరిగిన సింగారాల మల్లన్న జాతరలో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరి యాదవరెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని చందాపూర్‌లో అగ్ని ప్రమాదం కారణంగా నష్టపోయిన నూనె మహేశ్ కుటుంబ సభ్యులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు.

ఉర్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేటలోని పెద్దగుట్ట (తాటన్‌గుట్ట)లోని షాదుల్లా బాబా దర్గా వద్ద జరిగిన ఉర్సులో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గజ్వేల్‌లోని అజాద్ డిఫెన్స్ అకాడమీ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సోలిపేట సతీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొయిరయ్య, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి, నాయకులు సూతారి రమేశ్, చంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, చెరుకు లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, నంట పరమేశ్వర్‌రెడ్డి, సుభాష్‌గౌడ్, మల్లేశం, అభిద్ హుస్సేన్, మహ్మద్ జహంగీర్, ప్రభాకర్ రెడ్డి, ఎల్లాగౌడ్, భాస్కర్, అన్వర్, రజాక్, షాన్‌మియా, సల్మాన్ పాల్గొన్నారు.

బీసీ కమిషన్ సభ్యురాలికి సన్మానం

బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మిని సన్మానిస్తున్న డాక్టర్ రఘునందన్ రానా

చేర్యాల, జనవరి 12: బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మిని ఆదివారం ప్రముఖ పిల్లల వైద్యుడు తుంగ రఘునందన్‌రానా సన్మానించారు. ఆదివారం చేర్యాల పట్టణంలో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రానా మాట్లాడుతూ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలిగా ఎదిగిన బాలలక్ష్మి చేర్యాల ప్రాంతానికి గర్వకారణమన్నారు. బీసీల అభ్యున్నతికి కృషి చేయాలని ఆమెను కోరారు. కార్యక్రమంలో నాయకులు అభిగౌడ్, అందె అశోక్, జర్నలిస్ట్ అనుముల నర్సిరెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఓదార్చుతున్న బక్కి వెంకటయ్య

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

మిరుదొడ్డి, జనవరి 12: మిరుదొడ్డి టౌన్‌లో ఓ దిన పత్రికలో పని చేస్తున్న కటికె నరేశ్ తండ్రి కటికె కిషన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు సూకురి లింగం, నాయకులు అహ్మద్, రాజయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చొరవతోనే బాలాజీ దేవాలయ నిర్మాణం

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



దుబ్బాక బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న బక్కి వెంకటయ్య

దుబ్బాక, జనవరి 12: మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే దుబ్బాకలో బాలాజీ దేవాలయం అద్భుతంగా నిర్మించారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అభిప్రాయపడ్డారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మూడు రోజులుగా బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ఆదివారం గోదాదేవి కల్యాణోత్సవంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేంకటేశ్వరుడి కరుణ కటాక్షలతో దుబ్బాక నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో బాలాజీ దేవాలయం చైర్మన్ వడ్లకొండ శ్రీధర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రొట్టే రాజమౌళి, నాయకులు ఆస స్వామి, శ్రీనివాస్, దుబ్బరాజం, ప్రభాకర్ పాల్గొన్నారు.

హైనా దాడిలో జీవాలు మృతి

పంచనామా నిర్వహిస్తున్న అధికారులు

మద్దూరు (ధూళిమిట్ట), జనవరి 12: మద్దూరు మండలంలోని ధర్మారం, మర్మాముల గ్రామాల్లో హైనా కలకలం సృష్టించింది. ఏకకాలంలో రెండు సమీప గ్రామాల్లో దాడి చేయడంతో సుమారు 25జీవాలు మృతిచెందాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మర్మాముల గ్రామానికి చెందిన చెట్కూరి ఇస్తారి, ధర్మారం గ్రామానికి చెందిన గుడిసె కొమురయ్య గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే జీవాలను మేతకు తీసుకువెళ్లి రాత్రి దొడ్లలో తోలి ఇంటికి వచ్చారు. ఆదివారం తెల్లవారుజామున దొడ్ల వద్దకు వెళ్లి చూడగా రక్తపు మడుగలో జీవాలు పడి ఉండడాన్ని చూసి బాధితులు కన్నీరుమున్నీరుగా రోదించారు. ఇస్తారికి చెందిన 14 జీవాలు మృతిచెందగా మరో నాలుగు తీవ్రంగా గాయపడ్డాయి. కొమురయ్యకు చెందిన 11 జీవాలు మృతి చెందగా పలు జీవాలు తీవ్రంగా గాయపడ్డాయి. ఘటనా స్థలాలను ఫారెస్టు, పశువైద్యాధికారులు సందర్శించి, పంచనామా నిర్వహించారు. జీవాల మృతితో ఆర్థికంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని మాజీ సర్పంచ్ సుందరగిరి ప్రవంతిపరశురాములు, బీఆర్ఎస్ నాయకుడు జంగిలి కిష్టయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సిద్దిపేట టౌన్: రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న సీఐ వాసుదేవరావు

సిద్దిపేట టౌన్, జనవరి 12: వాహనదారులు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిద్దిపేట వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సిద్దిపేట గాంధీ చౌక్ వద్ద ఆదివారం వాహనదారులు, యువతకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లనే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మితిమీరిన వేగం ప్రమాదకరం

మితిమీరిన వేగం ప్రమాదకరమని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై గోపాల్‌రెడ్డి సూచించారు. మోటారు వాహన చట్టం నిబంధనలపై యువకులు, వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సైలు ఉమేశ్, సదాశివరావు, పోలీస్ సిబ్బంది పాలొన్నారు.

హుస్నాబాద్‌లో...

హుస్నాబాద్, జనవరి 12: ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సహకరించాలని హుస్నాబాద్ పోలీసులు కోరారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాతో పాటు పలు కూడళ్లలో ఏఎస్సై మల్లేశం, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు ఆటో, ద్విచక్రవాహనదారులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో రోడ్డు భద్రతపై అవగాహన

కొమురవెల్లి, జనవరి 12: మండల కేంద్రంలో ఎస్సై రాజు ఆధ్వర్యంలో భక్తులు, ప్రయాణికులకు రోడ్డు భద్రతపై పోలీసులు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి12: రోడ్డు భద్రత అనేది అందరి బాధ్యత అని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. మద్దూరు మండలంలోని సలాఖపూర్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై ఆయన అవగాహన కల్పించారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

సిద్దిపేట కమాన్, జనవరి 12: సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్‌లో బీరప్ప ఆలయ నిర్మాణానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తన వంతు సహాయంగా లక్ష విరాళంగా అందించారు. గ్రామంలో కుర్మ సంఘం నాయకులు కలిసి బీరప్ప ఆలయాన్ని నిర్మిస్తున్నామని సహాయం అందించాలని కోరగా.. ఆలయ నిర్మాణానికి సంఘం నాయకులకు లక్ష అందజేశారు. భవిష్యత్‌లో ఆలయ నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావును గొంగడితో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి క్రికెట్ పోటీలు

హుస్నాబాద్‌టౌన్, జనవరి 12: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి హెచ్‌పీఎల్ (హుస్నాబాద్ ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ రోడ్డులోని సబ్‌స్టేషన్ పక్కన నిర్వహించే ఈ పోటీలకు నియోజకవర్గంలోని క్రీడాకారులు హాజరు కావాలని వారు కోరారు. ఇందులో మొదటి బహుమతి రూ. 20వేలతోపాటు ట్రోఫీ, ద్వితీయ బహుమతి రూ.10వేలతో పాటు ట్రోఫీ అందజేస్తామని ప్రకటించారు. ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్, టోర్నమెంట్‌లో మ్యాన్ ఆఫ్‌ది సీరిస్ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తిగలవారు సెల్ 94926 46577, 95052 72513, 95058 95048 నంబర్లలో సంప్రదించాలని టోర్నమెంట్ నిర్వహకులు కోరారు.

బెజ్జంకిలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం

పోటీ పరీక్షల పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి

బెజ్జంకి, జనవరి 12: మండల కేంద్రంలో ఆదివారం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ యువత సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలయ్యే విధంగా చూస్తానని ప్రకటించారు. అనంతరం పోటీ పరీక్షలు సిద్ధమయ్యే యువతీ యువకులకు పుస్తకాలు అందించారు. వివేకానంద, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, ఐలమ్మ, అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోనగిరి మహేందర్, రూపేశ్, మధు, రవీందర్, సుధాకర్‌రెడ్డి, రజనీకాంత్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, సతీశ్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా దృష్టి సారించాలి

కొండపోచమ్మసాగర్‌ను పరిశీలిస్తున్న హనుమంత్‌రావు

మర్కూక్, జనవరి 12: కొండపోచమ్మసాగర్ వద్ద ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం దృష్టి సారించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీహెచ్.హనుమంత్‌రావు సూచించారు. మండలంలోని కొండపోచమ్మసాగర్‌లో శనివారం ముషీరాబాద్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం కొండపోచమ్మసాగర్‌కు చేరుకొని పరిశీలించారు. వెంటనే ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డితో చరవాణిలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదుగురు విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,మండల ఉపాధ్యక్షుడు చేభర్తి యాదగిరి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం గళమెత్తిన 'వంగపల్లి'

- రోడ్డు, సాగునీటి కాల్వల కోసం గ్రామస్తుల ధర్నా

సమస్యల పరిష్కారం కోసం వంగపల్లిలో ధర్నా చేస్తున్న గ్రామస్తులు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 12: మద్దూరు మండలంలోని వంగపల్లిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గ్రామంలోని బురుజు వద్ద గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో రోడ్లు, సాగునీటి కాల్వల నిర్మాణాలు చేపట్టాలని గ్రామస్తులు ముక్తకంఠంతో నినదించారు. దీంతో గ్రామంలో గంటపాటు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లేందుకు బీటీ రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. వర్షాకాలంలో కోతకు గురైన మట్టి రోడ్లపై ప్రయాణం చేయలేక అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వంగపల్లి-వల్లంపట్ల, వంగపల్లి-అమ్మాపూర్, వంగపల్లి-ఉప్పరోనిగడ్డల మధ్య బీటీ రోడ్లు నిర్మించాలని, వంగపల్లి-రేబర్తి గ్రామాల మధ్యలోని కల్వర్టు వద్ద బ్రిడ్జి